

పొట్లపల్లిలో రాజేశ్వరస్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు





హరహర మహాదేవ

మహాశివరాత్రి పురస్కరించుకుని జిల్లాలోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కొమురవెల్లి, పొట్లపల్లిలోని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. పొట్లపల్లి, కేశవాపూర్‌లోని ఆలయాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. సిద్దిపేటలోని పలు శివాలయాల్లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పూజలు నిర్వహించారు.

- మార్మోగిన శివనామం
- శివాలయాలకు పోటెత్తిన భక్తజనం
- ప్రత్యేక పూజలు, ఉపవాసాలు
- కొమురవెల్లి పెద్దపట్నం తిలకించేందుకు వేలాది మంది భక్తుల రాక
- ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రజాప్రతినిధులు, అధికారులు


కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకొనేందుకు తరలివచ్చిన భక్తులు


పొట్లపల్లిలో స్వయంభూ రాజేశ్వరస్వామికి పట్టువస్త్రాలను తీసుకొస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్


సిద్దిపేటలోని కోటిలింగాల ఆలయంలో శివలింగానికి క్షీరాభిషేకం చేస్తున్న హరీశ్‌రావు

హుస్నాబాద్‌రూరల్, మార్చి 8: హుస్నాబాద్ మండలం పొట్లపల్లిలోని స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయానికి శుక్రవారం భక్తులు పోటెత్తారు. రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ స్పీకర్ మధుసూధనాచారి, కరీంనగర్ పార్లమెంట్ మాజీ సభ్యుడు వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సతీష్‌కుమార్, చాడ వెంకట్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో కిషన్‌రావు, పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న 70 శివాలయాలను అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

ఆలయంలోని గండదీపానికి నూనె పోసేందుకు యువతులు పోటీపడ్డారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పటిష్ఠ భద్రత కల్పించారు. జాతర భద్రతా ఏర్పాట్లను సీసీ కెమెరాల నిఘాలో ఏసీపీ సతీష్‌కుమార్ పరిశీలించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ భక్తులకు అల్పాహారం అందించారు. ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపారు. అలాగే, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, వైస్‌చైర్మన్ అయిలేని అనిత, హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస, అక్కన్నపేట ఎంపీపీ మాలోతు లక్ష్మి జడ్పీటీసీ భూక్య మంగ, సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, టీపీసీసీ సభ్యుడు కేడం లింగమూర్తి హుస్నాబాద్ మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చిత్తారి పద్మ, పలువురు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్‌లోని లింగాలకొండపై వెలసిన చంద్రమహేశ్వరస్వామి, పందిల్లలో వెలసిన మహాలింగేశ్వరస్వామి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు.




సిద్దిపేటలోని కోటిలింగాల ఆలయంలో క్యూలో నిల్చున్న భక్తులు

పట్టువస్త్రాల సమర్పణ

అక్కన్నపేట: అక్కన్నపేట మండలం కేశవాపూర్‌లోని పార్వతీ రామలింగేశ్వర ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలను పిల్లాపాపలతో చల్లగా దీవించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆలయ కమిటీ చైర్మన్ ముత్తినేని రాజేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగపల్లి అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో..

కొమురవెల్లి, : త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రం చత్రియాయుధం త్రిజన్మ పాపసంహారం ఏకబిల్వం శివార్పణం, హరహర మహాదేవ శంభో శంకర అంటూ వీరశైవ అర్చక స్వరధ్వనులతో కొమురవెల్లి మల్లన్న ఆలయ ప్రాంగణం ప్రతిధ్వనించింది. మహాశివరాత్రి సందర్భంగా శివనామస్మరణతో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చారు. మల్లన్నకు అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తు భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. తోట బావి ప్రాంగణంలో నిర్వహించే పెద్దపట్నాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. లింగోద్భవకాలంలో మల్లికార్జునస్వామికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్ వివరించారు. పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి ఈవో బాలాజీశర్మ, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్ పర్యవేక్షణలో, చేర్యాల సీఐ ఎల్.శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మతసామరస్యాన్ని చాటిన యువకుడు

సిద్దిపేట క్రైం, మార్చి 8 : మహాశివరాత్రి పర్వదినాన ఓ ముస్లిం యువకుడు మతసామరస్యాన్ని చాటాడు. సిద్దిపేటకు చెందిన ఇర్షాద్ హుస్సేన్ జిల్లా రవాణాశాఖ సభ్యుడిగా కొనసాగుతున్నాడు. శుక్రవారం పట్టణంలోని పలు ఆలయాల వద్ద భక్తులకు పాలు, పండ్లు ఉచితంగా పంపిణీ చేశాడు. దాదాపు 12 సంవత్సరాలుగా ఉపవాస దీక్షలో ఉన్నవారందరికీ తనవంతు సాయంగా పండ్లు, పాలు అందజేస్తున్నానని చెప్పాడు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఇర్షాద్‌ను పలువురు అభినందించారు.


సిద్దిపేటలో భక్తులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఇర్షాద్

కాంగ్రెస్ వచ్చాక ఆర్టీసీకి పునరుజ్జీవం

- మహాలక్ష్మి పథకంతో బస్టాండ్‌లకు కళ
- ఎన్నికల కోడ్‌లోపే కార్మికుల సమస్యల పరిష్కారం
- మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, మార్చి 8 : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్టీసీకి పునరుజ్జీవం పోసి రూపాయి నష్టం లేకుండా ముందుకు తీసుకెళ్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. మహిళలకు ఉచిత ప్రయాణ పథకం ప్రారంభమైన నాటి నుంచి ఆర్టీసీ బస్టాండ్‌లు మహాలక్ష్ములతో కళకళలాడుతున్నాయన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 26 కోట్ల మంది మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేశారని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ప్రయాణిస్తున్నందుకు ఆర్టీసీకి నెలకు రూ.350 కోట్లు ప్రభుత్వం చెల్లిస్తుందని వెల్లడించారు. గతంలో ఆర్టీసీ బస్సుల్లో 40 నుంచి 50 లేదా 60 శాతం ఆక్యుపెన్సీ ఉంటే ప్రస్తుతం 100కు 100 శాతం ఆక్యుపెన్సీ పెంచుకున్నామన్నారు. 50 వేల మంది ఆర్టీసీ కుటుంబసభ్యుల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నామని, సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పి కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల కోడ్ వచ్చేలోపే గతంలో ప్రకటించిన బాండ్స్, పేమెంట్స్ ఇష్యూ చేస్తామన్నారు. అలాగే చీఫ్ సెక్రటరీ, ఆర్టీసీ ఎండీతో చర్చించి ఇతర సమస్యల పరిష్కారానికి జీవోలు విడుదల చేస్తామన్నారు. హుస్నాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుంచి ప్రతి రోజు 25 వేల మంది ప్రయాణిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, ఆర్టీసీ ఇడీ వినోద్‌కుమార్, ఆర్‌ఎం సుచరిత, సీఈ భూపతిరెడ్డి, డీఎం వెంకటేశ్వర్లు, సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



హుస్నాబాద్‌లో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

పోలీసులకు లొంగిపోయిన చిట్టీల వ్యాపారి

- పోలీస్‌స్టేషన్ వద్ద బాధితుల ఆందోళన

7లో..

ఐఐటీ హైదరాబాద్‌కు రూ.60 కోట్ల నిధులు

- ప్రకటించిన కేంద్ర శాస్త్ర సాంకేతిక విభాగం

7లో..


ఉచిత కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

చుక్కేస్తే చుక్కలే!

- రోజూ సాయంత్రం డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు
- కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్
- రెండు నెలల్లో 1318 మందికి జరిమానా
- పది మందికి జైలు శిక్ష

సిద్దిపేట క్రైం, మార్చి 8 : జిల్లా పోలీసులు మందుబాబులకు చుక్కలు చూపెడుతున్నారు. ప్రతీరోజు సాయంత్రం ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ టెస్టులను నిర్వహిస్తూ మద్యం తాగి వాహనం నడుపుతున్న వారిని పట్టుకుంటున్నారు. జరిమానాలను, జైలు శిక్షలు విధిస్తున్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో బీజేఆర్, నర్సాపూర్, ఎన్సాన్‌పల్లి రోడ్డు చౌరస్తాలలో, ముస్తాబాద్ ఎక్స్‌రోడ్, రాజీవ్ రహదారిపై క్రమం తప్పకుండా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలను ఏర్పాటు చేసి మద్యం ప్రియులను కట్టడి చేస్తున్నారు. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలను పసిగట్టిన కొందరు రూటు మార్చి పోలీసుల కండ్లు కప్పి వేరే దారిలో వెళ్తున్నారు. అది గమనించిన పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలను ఒకే చోట కాకుండా వేర్వేరు ప్రాంతాలకు మారుస్తూ నిర్వహిస్తున్నారు. దాంతో మద్యం తాగి వాహనాలు నడిపే వ్యక్తులు పోలీసులకు చిక్కక తప్పడం లేదు.



తాగి బండి నడిపితే జైలుకే

డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలలో వాహనదారులను ఆపి బ్రీత్ అనలైజర్ పరికరంతో ఊదిపిస్తారు. ఈ పరికరంలో 36 ఎంఎం రీడింగ్ వస్తే వాహనదారుడు మద్యం తాగినట్లుగా రుజువవుతోంది. ఈ విధంగా 36 ఎంఎం రీడింగ్ కన్నా ఎక్కువ వచ్చిన వారందరినీ పోలీసులు కేసు నమోదు చేసి వారి వాహనాలను తమ ఆధీనంలోకి తీసుకొని కోర్టులో హాజరు పరుస్తున్నారు. కోర్టులో జరిమానా కట్టిన తర్వాత వాహనాలను అప్పజెప్తున్నారు. బ్రీత్ అనలైజర్ పరికరంలో రీడింగ్ 150 ఎంఎం కన్నా ఎక్కువగా వచ్చిన వారిని కోర్టులో హాజరు పరిచినప్పుడు జడ్జి విచారణ చేపట్టి జరిమానాతో పాటు ఒకటి నుంచి రెండు రోజులు జైలు శిక్ష విధిస్తున్నారు. రెండోసారి డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికిన వాహనదారులకు ఐదు నుంచి ఆరు రోజులు జైలు శిక్ష విధిస్తూ మరోసారి మద్యం తాగి వాహనం నడిపితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.



ప్రమాదాలపై అవగాహన

డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికిన వాహనదారులను వారి కుటుంబసభ్యులను సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మద్యం తాగి వాహనాలు నడిపితే జరిగిన ప్రమాదాల గురించి అవగాహన కల్పిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని, కుటుంబసభ్యులు, భార్యాపిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచిస్తున్నారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డుపైకి వస్తుందని, యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని హెచ్చరిస్తున్నారు. మద్యం తాగి, అతివేగంతో వాహనాలు నడిపి జరిగిన ప్రమాదాల గురించి పోస్టర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. అనంతరం మద్యం తాగి వాహనాలను నడపమని ప్రతిజ్ఞ చేయిస్తున్నారు.

జరిమానా.. జైలు

ఈ సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలలలో సిద్దిపేట జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ టెస్టులను నిర్వహించి 1318కి జరిమానా విధించారు. వారిలో 10 మందికి జరిమానాలతో పాటు జైలు శిక్ష విధించారు.


మద్యం తాగిన వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు



మద్యం తాగి వాహనాలను నడిపితే కఠినమైన చర్యలు తీసుకుంటాం. తాగి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదం జరిగి, విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. ప్రమాదంలో యజమాని చనిపోతే కుటుంబం భార్య, పిల్లలు రోడ్డున పడుతున్నారు. మద్యం తాగి వాహనం నడిపడం వలన రోడ్డుపైన ఎదురుగా సక్రమంగా వచ్చే వాహనదారులకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో మద్యం తాగి వాహనం నడపకూడదు.

– సీపీ డాక్టర్ బి. అనురాధ

ప్రజాసమస్యలను గాలికొదిలేశారు

- పొలాలు ఎండుతున్నా నీళ్లివ్వడం లేదు
- కల్యాణలక్ష్మి అర్హులకు లక్ష, తులం బంగారమేది
- హామీలు ఇవ్వకున్నా కొత్త పథకాలు చేపట్టాం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

ఆంధ్రజ్యోతిప్రతినిధి,సిద్దిపేట/సిద్దిపేటక్రైం/సిద్దిపేటఅర్బన్, మార్చి 8: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసమస్యలను గాలికొదిలేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఈ ప్రభుత్వం అనాలోచితంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. శుక్రవారం ఆయన సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, 59 జీవో పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం పలు శివాలయాలను సందర్శించి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ గత ఎండాకాలంలో ఈ సమయానికి చెరువులు, కుంటలు, చెక్‌డ్యాములను నింపుకున్నామని గుర్తుచేశారు. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేస్తూ నీళ్లు విడుదల చేయడం లేదని ఆరోపించారు. నీళ్లు అందక రైతులు కష్టాలు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ విధానాలపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

కేసీఆర్ దయ.. మీరిచ్చిన బలంతోనే పని చేశా

చిన్నకోడూరు : 'మీ ప్రేమ ఎప్పటికి ఇలాగే ఉండాలి, మాజీ సీఎం కేసీఆర్ దయ, మీరు ఇచ్చిన బలంతోనే సిద్దిపేటలో ఒక్కొక్క పని చేసుకుంటూ వచ్చాను' అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. చిన్నకోడూరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం 500 మంది మహిళలకు ఆయన ఉచితంగా కుట్టుమిషన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో సాగునీటికి, కరెంట్‌కు ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదన్నారు. మళ్లీ దొంగ రాత్రి కరెంట్ వస్తుందని, బావుల దగ్గర మోటార్లు కాలుతున్నాయని మండిపడ్డారు. అనంతరం వాటర్ షెడ్ పథకం కింద మంజూరైన 310 మందికి చెక్కులను, రబీ సీజన్ (2021-22)కు సంబంధించిన 15 ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు చెక్కును అందజేశారు. చిన్నకోడూరులోని శివాలయంలో హరీశ్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాణిక్యరెడ్డి, వైస్ ఎంపీపీ పాపయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్‌లు సదానందం, కనకరాజు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో మోటార్లు కాలుతున్నాయ్

నారాయణరావుపేట : ఓల్టేజీ సమస్యతో మోటార్లు కాలిపోతున్నాయని, కాలువల ద్వారా నీళ్లు రాకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎదుట తమ గోడును వెళ్లబోసుకున్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండల కేంద్రంలోని బోరు మోటారు వైండింగ్ షాపును హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావుతో రైతులు మాట్లాడారు. యాసంగి పంటలకు నీళ్లలేక పంటలు ఎండిపోతున్నాయని, ఒక వైపు మోటారు కాలిపోయి రిపేరు వస్తే రూ.15 వేల ఖర్చు వస్తుందని, నేటి వరకు రైతుబంధు పైసలు రాలేవని రైతులు వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వం ఉండగా నీళ్ల, కరెంటు కష్టాల టెన్షన్ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా మోటార్లు కాలిపోతున్న సంఖ్య ఎక్కువున్నట్లు షాపు యజమాని తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ ఉపాధ్యక్షుడు సంతోష్, మాజీ సర్పంచ్ పొన్నాల సత్తయ్య, మాజీ ఎంపీటీసీ రత్నాకర్‌రెడ్డి, రైతులు ఉన్నారు.


మోటారు వైండింగ్ షాపులో రైతులతో, షాపు యజమానితో మాట్లాడుతున్న హరీశ్‌రావు

BHIMAA SHIVA THANDAVAM నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మికళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30
తారకరామ - కాచిగూడ 11.15,2.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
విజయలక్ష్మి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
SV సినీప్లెక్స్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS LLP

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

BHUVANESHWARI PICTURES

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.45am
ఏషియన్ సినీమాక్స్ - ఆర్.సి.పురం 11.00am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.40pm
జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45am
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.15am
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.15pm

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00


SUPER HIT నేడే చూడండి



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.20am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.55am
జిఎస్‌ఎమ్ - మదీనగూడ 1.45pm
వెర్టెక్స్ సత్య - కవాడిగూడ 5.00pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.10pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm

SUCHIN CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

చిన్నశంకరంపేటలో పోలీసుల కవాతు



చిన్నశంకరంపేట కవాతు చేస్తున్న కేంద్ర బలగాలు

చిన్నశంకరంపేట, మార్చి 8: రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు కేంద్ర పోలీసు బలగాలతో కవాతు నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ నారాయణగౌడ్ తెలిపారు. శుక్రవారం ఎస్‌ఐ నారాయణగౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కేంద్ర పోలీసు బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించాయి. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి చిన్నశంకరంపేట వీధుల్లో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినట్టు తెలిపారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కవాతులో ఏఎస్‌ఐ లక్ష్మణ్, 100 మంది పోలీసులు పాల్గొన్నారు.

వట్‌పల్లి ఉర్సు ఏర్పాట్ల పరిశీలన



ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఐ

వట్‌పల్లి, మార్చి 8: వట్‌పల్లిలోని వెంకట ఖ్వాజా దర్గా ఉర్సు సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను శుక్రవారం జోగిపేట సీఐ అనిల్ కుమార్ స్థానిక ఎస్‌ఐ కోటేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యుడు స్థానిక పోలీస్ సిబ్బందితో ఉత్సవాల నిర్వహణ, ట్రాఫిక్ మళ్లింపు, బందోబస్తు ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్సులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు

ఉద్యోగులను అవమానించేలా హరీశ్‌రావు వ్యాఖ్యలు

● ఉపాధ్యాయ సంఘాల నేతల అభ్యంతరం

మెదక్ అర్బన్, మార్చి 8: రైతుబంధు డబ్బులు నిలిపి ఏసీ గదుల్లో కూర్చునే ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు చెల్లించిదని మాజీ మంత్రి హరీశ్‌రావు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్‌గౌడ్, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇది రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్న ఉద్యోగులను అవమానించడమేనన్నారు. రైతుబంధుకు తాము వ్యతిరేకం కాదని, రైతులకు, ఉద్యోగుల జీతాలకు సంబంధం ఏమిటని వారు ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ నాయకులు ఇలా ప్రజలను ఉద్యోగులపైకి ఉసిగొల్పి ప్రయోజనం పొందాలనుకోవడం బాధాకరమన్నారు.

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI PICTURES 9885291789

SUPER HIT నేడే చూడండి



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659



ఢిల్లీలో ఐఐటీ-హెచ్ డైరెక్టర్ బీఎస్ మూర్తికి షీల్డ్‌ను అందజేస్తున్న కేంద్ర మంత్రి జితేంద్రసింగ్

ఐఐటీ హైదరాబాద్‌కు రూ.60 కోట్లు

● ప్రకటించిన కేంద్ర శాస్త్ర సాంకేతిక విభాగం

కంది, మార్చి 8 : అత్యాధునిక మైక్రోస్కోపి పద్ధతులను ఉపయోగించి, వినూత్న పరిశోధనలు చేయడానికి సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్‌కు రూ.60 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అధునాతన అనలిటికల్ టెక్నికల్ హెల్ప్ ఇన్‌స్టిట్యూట్స్ (సాతీ) పథకం ద్వారా కేంద్ర డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఎస్‌టీ) ఈ నిధులను విడుదల చేసింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన సాతీ కార్యక్రమంలో ఐఐటీ-హెచ్ పరిశోధనలను అభినంధిస్తూ డైరెక్టర్ బీఎస్ మూర్తికి కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ షీల్డ్‌ను బహూకరించారు. అనంతరం ఐఐటీ-హెచ్ పరిశోధనల కోసం నిధులను ప్రకటించారు. ఈ సందర్భంగా ఐఐటీ-హెచ్ డైరెక్టర్ బీఎస్ మూర్తి మాట్లాడుతూ వినూత్న విభాగాల్లో శాస్త్రవేత్తలను ప్రోత్సహించడానికి ఐఐటీ హైదరాబాద్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రపంచ స్థాయి పరిశోధనల్లో తమ విద్యార్థులు పోటీ పడుతున్నారని, అందుకు తగిన విధంగా తమ అధ్యాపక బృందం కృషి చేస్తుందని ఆయన వెల్లడించారు. సెంట్ ఫర్ ఇన్-సిటు అండ్ కోరిలేటీవ్ మైక్రోస్కోపి పద్ధతులను ఉపయోగించి శాస్త్రీయ లక్ష్యాలను పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని బీఎస్ మూర్తి తెలిపారు.

అడుగంటిన భూగర్భ జలాలు.. ఎండుతున్న వరిపంట

● నెర్రెలు బారుతున్న పొలాలు ● పశువుల మేతగా వరి చేలు ● గోదావరి జలాలు మళ్లించి ఆదుకోవాలని రైతుల వేడుకోలు



ఆకునూరు గ్రామంలో ఎండిపోయిన వరిపంట, (ఇన్‌సెట్‌లో) నెర్రెలు బారిన వరిపొలం, నీళ్లు అందక పొలంలో గేదెలను మేపుతున్న దృశ్యం

చేర్యాల, మార్చి 8 : తలాపున తపాస్‌పల్లి రిజర్వాయర్ ఉన్నా, వేసవి ప్రారంభంలోనే భూగర్భ జలాలు అడుగంటి చేర్యాల, కొమురవెల్లి మండలాల్లో పంటలు ఎండిపోతున్నాయి. కొద్ది రోజులక్రితం వరకు మొగిపురుగు సోకి వరిచేలు దెబ్బ తినడంతో కలవరపడిన రైతులు ప్రస్తుతం పంటలు ఎండుతుండటంతో ఆందోళన చెందుతున్నారు. పచ్చని పొలాలు కళ్ల ముందే నెర్రెలు బారుతుండటంతో కన్నీరుమున్నీరవుతున్నారు. ఎన్ని బోర్లు వేసినా నీరు పడకపోవడంతో గత్యంతరం లేక పొలాల్లో పశువులను మేపుతున్నారు. గతంలో మండుటెండల్లో సైతం దేవాదుల ద్వారా తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి జనగామ నియోజకవర్గం వ్యాప్తంగా చెరువుల్లోకి గోదావరి జలాలను మళ్లించారు. కానీ ఈసారి నీరు విడుదల చేయకపోవడంతో చెరువులు, కుంటలు బోసిపోతున్నాయి. రోజురోజుకూ ఎండలు పెరిగిపోతుండటంతో రిజర్వాయర్‌లో నిల్వ ఉన్న నీటినైనా చెరువులలోకి మళ్లించి పంటలు కాపాడేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ వహించాలని రైతులు వేడుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆకునూరు గ్రామంలో బోర్లలో సరిగా నీరు రాక సుమారు 100 ఎకరాల వరకు వరి పంట ఎండుముఖం పట్టిందని రైతులు వాపోతున్నారు. మండలంలోని ఇతర గ్రామాల్లో సైతం ఇదేవిధంగా బోర్ల నుంచి నీరందక వరి పొలాలు ఎండుతున్నాయని చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాము పంట నష్టాన్ని భరించలేమని వాపోతున్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

వరి పొలాలు ఎండుతున్న విషయమై మండల వ్యవసాయాధికారి అఫ్రోజ్‌ను సంప్రదించగా.. మండలంలో మొత్తం 19,500 ఎకరాల్లో వరి సాగవుతుందని, ఆయా గ్రామాల్లో 50 నుంచి 100 ఎకరాల చొప్పున వరి పొలాలు నీరందక ఎండుముఖం పట్టాయని పలువురు రైతుల నుంచి ఇప్పుడిప్పుడే ఫిర్యాదులు అందుతున్నట్టు చెప్పారు. ఈ విషయాన్ని తాము ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

తొమ్మిది బోర్లు ఎండిపోయాయి

నాకున్న ఎనిమిది ఎకరాల భూమిలో వరి సాగు చేశాను. 9 బోర్లు ఉన్నప్పటికీ నీరు ఏ మాత్రం రావడం లేదు. భూగర్భజలాలు అడుగంటి పంటకు నీరందక ఎండుముఖం పట్టింది. నీటిని తెచ్చుకుని కాపాడుకునే పరిస్థితి లేదు. కనీసం పశువులనైనా కాపాడుకునేందుకు చేలను మేతగా వేయాల్సిన దుస్థితి నెలకొన్నది. నాతో పాటు చుట్టుపక్కల రైతులు కూడా వరిపొలాల్లో పశువులను మేపుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలి.

- జంబుల రాంరెడ్డి, ఆకునూరు

పోలీసులకు లొంగిపోయిన చిట్టీల వ్యాపారి

● పోలీస్ స్టేషన్ వద్ద బాధితుల ఆందోళన



తూప్రాన్ పోలీసు స్టేషన్ వద్దకు తరలివచ్చిన బాధితులు

తూప్రాన్, మార్చి 8: అధిక వడ్డీ ఆశ చూపి భారీ వసూళ్లతో పరారైన వ్యక్తి పోలీసులకు లొంగిపోయాడు. పోలీసుస్టేషన్‌కు వచ్చి లొంగిపోవడంతో బాధితులు పోలీసుస్టేషన్ వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఈ సంఘటన మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో శుక్రవారం చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. తూప్రాన్ పట్టణంలో చిట్టీల వ్యాపారం నిర్వహించే బిజిలిపురం యాదగిరి (37) అధిక వడ్డీ ఆశ చూపించి మెదక్, సిద్దిపేట జిల్లాలకు చెందిన పలువురి వద్ద కోట్లలో వసూళ్లు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ నెల 4న పెద్దగుట్ట దర్గాకు భార్య పిల్లలతో వెళ్లి అదృశ్యం కాగా, 6న బాధితులు తూప్రాన్ పోలీసుస్టేషన్ వచ్చి లక్షల్లో చెల్లింపులు చేశామని ఫిర్యాదు చేశారు. పరారీలో ఉన్న యాదగిరి భార్య పిల్లలతో శుక్రవారం పోలీసుస్టేషన్‌కు చేరుకున్నాడు. శుక్రవారం సైతం బాధితులు నష్టపోయామని ఫిర్యాదులు చేశారు. యాదగిరి పోలీసుస్టేషన్‌కు వచ్చిన విషయం తెలుసుకున్న బాధితులు పెద్ద ఎత్తున పోలీసుస్టేషన్‌కు తరలివచ్చి, రోజంతా అక్కడే ఉండి ఆందోళన చేపట్టారు. యాదగిరితో మాట్లాడించాలని డిమాండ్ చేస్తూ గొడవ చేశారు. కొందరినే పోలీసుస్టేషన్‌లో మాట్లాడేందుకు అవకాశం ఇస్తున్నారని, యాదగిరిని బయటకు పంపిస్తే మాట్లాడుతామని బాధితులు డిమాండ్ చేశారు. పోలీసు స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న బాధితులకు ఎస్‌ఐ శివానందం నచ్చజెప్పారు. ప్రస్తుతం విచారణ చేస్తున్నామని, అధికారులు ఏడుపాయల బందోబస్తులో ఉన్నందున వారు రాగానే పరిశీలన చేస్తారని చెప్పి, పోలీసుస్టేషన్ వద్ద గుమిగూడిన బాధితులను బయటకు పంపించారు. ఇదిలా ఉండగా, ఇంత పెద్దమొత్తంలో తాను తీసుకోలేదని, తనకు కూడా రావల్సి ఉందని యాదగిరి పేర్కొంటున్నాడు.

మూడు నెలలుగా వేతనాలు రాక.. ఉపాధిహామీ సిబ్బంది విలవిల



తొగుట మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పర్యవేక్షిస్తున్న సిబ్బంది (ఫైల్)

తొగుట, మార్చి 8: ఉపాధిహామీ కింద ప్రతి రోజూ గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనుల్లో కూలీలకు పని కల్పిస్తూ, నిరంతరం పర్యవేక్షించే సిబ్బందికి మూడునెలలుగా వేతనాలు అందక సతమతమవుతున్నారు. అభివృద్ధిలో కీలకపాత్ర వహించే సిబ్బంది వేతనాల కోసం ఎదురు చూస్తూ, అప్పులతో రోజులు వెళ్లదీయాల్సిన దుస్థితి నెలకొన్నది. వివరాల్లోకి వెళ్తే..

గ్రామీణ ప్రాంత ప్రజల వలసల నివారణకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల సమన్వయంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం చేపట్టిన విషయం విదితమే. నిత్యం గ్రామీణ ప్రజలకు పనులు కల్పిస్తూ, ఉపాధిహామీ పథకాన్ని పర్యవేక్షిస్తూ జిల్లాలో వివిధ హోదాల్లో సుమారు 490 మంది సిబ్బంది పని చేస్తున్నారు. అయితే సిబ్బందికి మూడు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వారికి సుమారు రూ.3 కోట్ల వరకు వేతనాలు రావాల్సి ఉంది. జిల్లాలోని అన్ని గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించి వారు చేసిన పనుల కొలతలు తీసుకుని కంప్యూటర్‌లలో నమోదు చేయడం, వారందరిని సమన్వయ పరిచేలా మండల స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ప్రతిరోజూ ఉపాధిహామీ అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. కూలీలకు సక్రమంగా కూలి డబ్బు అందేలా చూస్తున్నారు. ఇందు కోసం జిల్లాలో 319 మంది క్షేత్రసహాయకులు (ఫీల్డ్ అసిస్టెంట్లు), 32మంది కంప్యూటర్ ఆపరేటర్లు, 12 మంది అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్లు(ఏపీవోలు), 15 మంది ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్(ఈసీ), 91 మంది టెక్నికల్ అసిస్టెంట్లు(టీఏ), 21 మంది డీఆర్‌డీఈ సిబ్బందిని ప్రభుత్వం నియమించింది. కూలీలకు పని కల్పిస్తున్న సిబ్బందికి మాత్రం మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో విలవిల్లాడుతు ఆర్థిక ఇబ్బందులతో కొట్టు మిట్టాడుతున్నారు. జీతాలు రాకపోవడంతో అప్పులు చేస్తున్నామని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిస్తాం

కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన నిధుల శాతం పూర్తవడంతో సిబ్బంది వేతనాల కేటాయింపునకు ఆలస్యమైన మాట వాస్తవమే. దాంతో గత డిసెంబర్ నుంచి సిబ్బందికి వేతనాలు ఇవ్వలేకపోయాం. కూలీలకు మాత్రం సకాలంలో డబ్బులు జమ అవుతున్నాయి. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో వేతనాలు అందేలా చూస్తాం.

- జయదేవ్, డీఆర్డీఏ పీడీ

మూడు నెలలుగా జీతాలు రాలే



ఉపాధిహామీ పథకంలో కూలీలకు పనికల్పిస్తూ నెలనెలా వారికి డబ్బులు వచ్చేలా చూస్తున్నాం. మాకు మాత్రం మూడు నెలలుగా జీతాలు రావడం లేదు. మా కుటుంబ పోషణ కష్టతరంగా ఉంది. ఇల్లు గడవడానికి అప్పులు చేయాల్సి వస్తుంది. ప్రభుత్వం వెంటనే మా జీతాలు తొందరగా విడుదల చేసి న్యాయం చేయాలి.

- కిషన్‌రాజ్, ఏపీవో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



శ్రీనివాస్ (ఫైల్)

కొండాపూర్, మార్చి 8: అప్పుల బాధ భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కొండాపూర్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం చోటు చేసుకున్నది. ఎస్‌ఐ హరిశంకర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. అలియాబాద్‌కు చెందిన హరిజన్ శ్రీనివాస్(40) ప్రైవేట్ ఫైనాన్స్‌లో రుణం తీసుకుని ట్రాక్టర్ నడుపుతూ జీవిస్తున్నాడు. అయితే తన అనారోగ్య కారణాలతో ఫైనాన్స్‌లో వాయిదాలు చెల్లించలేదు. దీంతో ఫైనాన్స్ వారు ట్రాక్టర్‌ను తీసుకెళ్లారు. ఆరోగ్యం సహరించక, అప్పులు తీరక తీవ్ర మనస్తాపానికి గురై ఉదయం 3గంటలకు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా పొలం వద్దకు వెళ్లి చెట్టుకు ఉరేసుకున్నాడు. మృతుడి భార్య మంజుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్‌ఐ వెల్లడించారు.

మనుమరాలు ఫిర్యాదు చేసిందని వృద్ధుడు..

కొండాపూర్, మార్చి 8: కుటుంబ తగాదాలతో మనవరాలు తనపై ఫిర్యాదు చేసిందనే మనస్తాపానికి గురైన ఓ వృద్ధుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన శుక్రవారం మండలంలోని మునిదేవునిపల్లి గ్రామంలో చోటు చేసుకున్నది. మునిదేవునిపల్లి గ్రామానికి చెందిన వడ్ల పండరి(68) కుటుంబంలోని మనువడు, మనవడి భార్య గొడవపడ్డారు. కుటుంబ తగాదాలపై సంగారెడ్డి మహిళా పోలీస్ స్టేషన్‌లో మనువడి భార్య ఫిర్యాదు చేసింది. ఫిర్యాదులో తన పేరు పేర్కొనడంతో జీర్ణించుకోలేని పండరి ఉదయం 6 గంటలకు పొలంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్‌ఐ తెలిపారు.

పరిశ్రమలో గాయపడిన మరో కార్మికుడి మృతి

● మూడుకు చేరిన మృతుల సంఖ్య

హత్నూర, మార్చి 8: హత్నూర మండలం గుండ్ల మాచునూర్ గ్రామంలో కోవాలెంట్ పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మరో కార్మికుడు మృతి చెందాడు. కోవాలెంట్ పరిశ్రమలో ఈ నెల 5న జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన ముగ్గురు కార్మికులను ఆసుపత్రికి తరలించగా వినోద్ కుమార్, లై బాబు అనే ఇద్దరు మరణించారు. ఈ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన పాదర్ మరాండ్(50) అనే కార్మికుడు శుక్రవారం మరణించాడు. దీంతో ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య మూడుకు చేరింది.

పురుగుల మందు తాగిన వ్యక్తి ..

హవేళిఘణపూర్, మార్చి8: ఆర్థిక ఇబ్బందులను భరించలేక ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని లింగ్సాన్‌పల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. లింగ్సాన్‌పల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి అనిల్(31) ఆటో నడుపుతూ, వ్యవసాయం చేస్తూ జీవించేవాడు. కొంత కాలంగా మృతుడి భార్య అనారోగ్యం పాలైంది. దీంతో ఆమెను హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆస్పత్రిలో చేర్పి వైద్యం చేయిస్తున్నాడు. దీంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. గురువారం భార్యను హాస్పిటల్‌లో చూపించి నాగాపూర్‌లోని అత్తవారి ఇంట్లో దింపేసి వచ్చాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేసుకున్నాడు. గమనించిన ఇరుగు పొరుగు వారు మెదక్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టు మార్టం కొరకు మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించినట్టు తరిలించినట్టు ఏఎస్‌ఐ సమియోద్దీన్ తెలిపారు. మృతుడికి భార్య కవిత, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

అల్లోల్ చౌరస్తా వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

జహీరాబాద్, మార్చి 8: పట్టణంలోని అల్గోల్‌చౌరస్తా(డౌన్‌టౌన్)వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని పట్టణ ఎస్‌ఐ. లక్ష్మారెడ్డి తెలిపారు. ఎస్‌ఐ వివరాల ప్రకారం.. అల్గోల్ చౌరస్తా వద్ద ఓ గుర్తు తెలియని మృత దేహం పడిఉందని స్థానికులు శుక్రవారం సమాచారమిచ్చారు. వయస్సు సుమారు 43ఏళ్ల వరకు ఉంటుందని, ఎర్ర చొక్కా ధరించి ఉన్నట్టు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేశామన్నారు. మృతుడికి సంబంధించిన వారెవరైన ఉంటే జహీరాబాద్ పోలీసులను సంప్రదించాలని ఆయన తెలిపారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

చిన్నశంకరంపేట, మార్చి 8: చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకున్నది. ఎస్‌ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల మేరకు గత నెల 29న గవ్వలపల్లి తాండా కొయ్యమర్రి తండా సమీపంలోని గుర్తు తెలియని వ్యక్తి ఓ చెట్టు నుంచి ప్రమాదవశాత్తు కాలు జారి పడ్డాడు. తీవ్ర గాయాలు కావడంతో తండా వాసులు 108 వాహనంలో మెదక్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందాడు. గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉందని, తెలిసిన వారు ఎవరైనా ఉంటే చిన్నశంకరంపేట ఎస్‌ఐ ఫోన్ 8712657937 సంప్రదించాలన్నారు.

పిల్లలతో సహా మహిళ అదృశ్యం

సిద్దిపేట అర్బన్, మార్చి 8: సిద్దిపేట అర్బన్ మండలం నాంచార్‌పల్లి సమీపంలోని పూజ పౌల్ట్రీ ఫామ్ లో పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన మహిళ తన ఇద్దరు పిల్లలతో కనిపించకుండా పోయినట్టు భర్త ఫిర్యాదు చేశారు. శుక్రవారం 3 టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్‌కు చెందిన పాట్నా రజాన్ దేవి (30), తన ముగ్గురు పిల్లలు అయినా ప్రీతి(7), లడ్డు (5), ప్రీతి (3)లతో కలిసి గురువారం నుంచి కనిపించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. బీహార్ రాష్ట్రానికి చెందిన మేహిల్ కుమార్‌పై తనకు అనుమానం ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరి మృతి

● సంగారెడ్డి జిల్లా శివ్వంపేట బీరు పరిశ్రమ వద్ద ఘటన



నెనావత్ అశోక్(ఫైల్) | ఘటనాస్థలంలో పడి ఉన్న మృతదేహాలు | లకావత్ శ్రీను (ఫైల్)

పుల్‌కల్, మార్చి 8: గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొన్న ఘటనలో ఇద్దరు అడ్డా కూలీలు దుర్మరణం చెందారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలోని సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161 జాతీయ రహదారిపై శివ్వంపేట గ్రామ శివారులోని చార్మినారు బీరు పరిశ్రమ వద్ద శుక్రవారం ఉదయం చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. అల్లాదుర్గం మండలం ముప్పారం గిరిజన తండాకు చెందిన నెనావత్ అశోక్(30), టేక్మాల్ మండలం మల్కాపూర్(అంతాయపల్లి) గిరిజన తండాకు చెందిన లకావత్ శ్రీను(35) జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఇద్దరిదీ బావ బామ్మర్దుల బంధుత్వం. ఇద్దరు శుక్రవారం ఉదయం గడిపెద్దాపూర్ చౌరస్తా వద్ద కలుసుకుని అశోక్ బైక్‌పై సంగారెడ్డికి కూలీ పని కోసం బయలుదేరారు. ఈ క్రమంలో శివంపేట బీరు పరిశ్రమ వద్దకు రాగానే సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161 జాతీయ రహదారిపై ప్రయాణిస్తుండగా వెనుక వైపు నుంచి వేగంగా వస్తున్న గుర్తు తెలియని వాహనం వారి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బావబామ్మర్దులిద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. హెల్మెట్ ధరించి మోటార్ బైక్ నడుపుతున్న అశోక్, వెనుక కూర్చున్న శ్రీను తలపై నుంచి వాహనం దూసుకు వెళ్లడంతో తలలు ఛిద్రమై, సంఘటనా స్థలమంతా రక్తసిక్తమయింది. ఈ సమాచారమందుకున్న ఇరు కుటుంబాల సభ్యులు ఘటనా స్థలానికి చేరుకోవడంతో ఆ ప్రాంతమంతా రోదనలతో హృదయవిదారకంగా తయారైంది. పుల్కల్ ఎస్‌ఐ శ్రీకాంత్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. అందుబాటులో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. కాగా ఒకేసారి బావ బామ్మర్దులిద్దరూ మృతి చెందడటంతో ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొన్నది. ప్రమాద స్థలాన్ని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్‌నాయక్ సందర్శించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

మెదక్‌లో కబేళా లేకుండా మాంసం విక్రయాలు

● టెండర్లు పూర్తయినా పనులు చేపట్టని వైనం ● ఇళ్లలోనే పశువుల వధ



రహదారి పక్కనే మాంసం విక్రయాలు జరుపుతున్న దృశ్యం

మెదక్, మార్చి 8: మెదక్ జిల్లా కేంద్రంలో గత దశాబ్దకాలంగా పశువధశాల (కబేళా) లేకుండానే మాంసం విక్రయాలు కొనసాగుతున్నాయి. గతంలో ఫతేనగర్ వీధి పరిధిలో ఉండే ఓ కబేళాలోనే జంతువులను వధించి మాంసం అమ్మేవారు. ఆ భవనం పాతబడిపోవడంతో కూల్చివేశారు. ఆ తర్వాత అప్పటి మున్సిపల్ పాలకవర్గం మరోచోట కబేళా నిర్మించాలని తీర్మానించింది. ఏడాదిక్రితమే పశువధశాల నిర్మాణానికి రూ.2 కోట్ల అంచనా వ్యయంతో అంచనాలను తయారు చేశారు. వెంటనే టెండర్లను సైతం పిలిచారు. ప్రక్రియ పూర్తి కాగానే మొదటి విడతగా రూ.కోటి విడుదలయ్యాయి. అంతా సక్రమంగా జరిగినప్పటికీ నిర్మాణానికి స్థలం ఎంపిక జరగలేదు. జనావాసాల మధ్య పశువధశాల నిర్మించడాన్ని ప్రజలు వ్యతిరేకించడంతో నిర్మాణపు పనులను ప్రారంభించలేదు. జిల్లా కేంద్రమైనప్పటి నుంచి మెదక్ పట్టణం క్రమంగా విస్తరించడంతో తదనుగుణంగా జనాభా సైతం పెరుగుతున్నది. నిత్యం చుట్టు పక్కల గ్రామాల నుంచి మాంసం కొనుగోళ్లు చేస్తూ ఉంటారు. మాంసాహార హోటళ్లు ఎక్కువయ్యాయి.

పశువులకు వైద్యపరీక్షలేవీ?

ఏళ్ల తరబడి వ్యాపారులు ఇళ్ల వద్దనే పశువుల్ని వధించి మాంసం విక్రయాలు జరుపుతున్నారు. విక్రయాలకు ముందు పశువులకు వైద్య పరీక్షలు జరపడంలేదు. వధించే గొర్రెలు, మేకలు, పొట్టేళ్లు ఆరోగ్యంగా ఉండాలి. గర్భం దాల్చి ఉండరాదు. పైగా 8 కిలోల పైనే బరువు తూగాలి. వాటికి ఎలాంటి అనారోగ్యం సోకినా ఆ జీవాలను మాంసానికి వినియోగించొద్దని నిబంధనలు పేర్కొంటున్నాయి.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పూర్తయితేనే..

పట్టణ జనాభా పెరిగిపోవడంతో మార్కెట్ సరిపోవడం లేదు. ఆదివారం వచ్చిందంటే మార్కెట్ రోడ్డు ట్రాఫిక్‌తో కిక్కిరిసిపోతుంది. మీట్ మార్కెట్‌లో వ్యాపారులకు సరిపోను షాపులు లేక పోవడంతో పట్టణ పరిధిలోని రహదారుల పక్కనే మాంసం విక్రయాలు సాగిస్తున్నారు. దుమ్మూ, ధూళీ మధ్య అమ్మకాలు జరుపుతున్నారు. దీంతో వినియోగదారులు డబ్బులు వెచ్చించి మాంసం కొనుగోలు చేసి అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నారు. ప్రస్తుతం కోర్టు సముదాయాల ఎదుట నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు సాగడంలేదు. పనులు పిల్లర్ల దశలోనే ఆగిపోవడం పట్ల ముందుకు సాగుతాయో..లేదో నని ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు. పాలకులు స్పందించి శీఘ్రగతిన పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నలుగురు బాలురపై పోక్సో కేసు

చేగుంట మార్చి 8: మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై నలుగురు బాలురు లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. వేధింపులు అధికం కావడంతో బాలిక తన తల్లిదండ్రులకు ఈ విషయం తెలియజేసింది. వారు చేగుంట పోలీసులకు ఫిర్యాదు చేయగా నలుగురు మైనర్ బాలురపై కేసు నమోదు చేసినట్లు సమాచారం.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

మిరుదొడ్డి, మార్చి 8: అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మనస్తాపం చెందిన ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన అక్బర్‌పేట-భూంపల్లి మండలం మోతె గ్రామంలో శుక్రవారం చోటుచేసుకున్నది. అక్బర్‌పేట-భూంపల్లి పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పిల్లి భూపతి(49)అనే రైతు కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నాడు. అయినా ఆరోగ్యం కుదుటపడకపోవడంతో తీవ్ర మనస్తాపం చెంది వ్యవసాయ పొలం వద్ద ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. చుట్టుపక్కల రైతుల నుంచి సమాచారమందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహానికి పంచనామా నిర్వహించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్టు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాక ఆస్పత్రికి తరలించారు.


ఉపాధి కూలీలకు జియో ట్యాగ్ వద్దు



సీహెచ్ కొనాపూర్ లో ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నర్సింహులు

కొండాపూర్, మార్చి 8: ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచి నీరు వంటి సౌకర్యాలను కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం మండల పరిధిలోని సీహెచ్ కొనాపూర్‌లో ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకొని మాట్లాడారు. ఉపాధి హామీలో చేస్తున మార్పులను రద్దు చేయాలన్నారు. ఉపాధి కూలీలకు జియో ట్యాగ్ పెట్టొద్దని, సూచిస్తూ కేంద్రా ప్రభుత్వం అనుసరిస్తున్న విధివిధానాలను దుయ్యబట్టారు. పని ప్రదేశంలో జియో ట్యాగ్ పేరుతో కూలీల ఫోటోలు పెట్టడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నరన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని, కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సభ్యులు రాములు, అం.నేయులు, మల్లేశం, రసూల్, పాండు, కూలీలు మల్లేశం, శేఖర్,లక్ష్మీ, సుగుణమ్మ, వెంకటయ్య, రత్నయ్య పాల్గొన్నారు.

ఉత్సాహంగా జిల్లాస్థాయి ఫుట్‌బాల్ పోటీలు



ప్రథమ స్థానంలో నిలిచిన మెదక్ జట్టు

మెదక్ అర్బన్, మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ ఫుట్‌బాల్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఇందిరా గాంధీ మైదానంలో బాలికలకు జిల్లాస్థాయి ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో నాలుగు జట్లు పాల్గొనగా.. మెదక్ జట్టు ప్రథమ బహుమతి సాధించింది. ప్రతిభ కనబరిచిన జట్లకు డీవైఎస్‌వో నాగరాజు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి వంశీ, కోశాధికారి రూపేందర్, పీఈటీ రవి, కోచ్‌లు ప్రకాశ్, భాగ్యమ్మ, అకాడమీ సభ్యులు ప్రశాంత్, వినయ్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాల దాహార్తి తీరేదెలా?


● నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరిన నీటి తొట్లు ● పట్టించుకోని అధికారులు ● రూ. లక్షల ప్రజాధనం వృథా

చిన్నకోడూరు, మార్చి 8: వేసవిలో మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు లక్షల రూపాయలు ఖర్చు చేసి గతంలో మండలంలోని పలు గ్రామాల్లో నీటి తొట్లను నిర్మించారు. అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో వాటిని పట్టించుకునేవారే కరువయ్యారు. దీంతో అవి నిరుపయోగంగా మారి ప్రస్తుతం శిథిలావస్థకు చేరుతున్నాయి.

దాహార్తితో అల్లాడుతున్న మూగజీవాలు

రోజుకు రోజుకూ ఎండల తీవ్రత పెరిగిపోతున్నది. వేసవిలో అడవికి మేతకు వెళ్లిన మూగజీవాలకు నీరు దొరకని పరిస్థితి. గ్రామంలోని నీటి తొట్లలో నీరు పెడదామంటే, వాటిల్లో నీరు ఉండదు. వ్యవసాయ బావుల వద్ద నీరు అందుబాటులో ఉండదు. అదేవిధంగా చెరువులు, కుంటలు, వాగుల్లో నీటి మట్టం తగ్గడంతో మూగజీవాల దాహార్తిని ఎలా తీర్చాలంటూ పశు పోషకులు తలలు పట్టుకుంటున్నారు. దీంతో ఎక్కడ చూసినా నీరు లేక మూగ జీవాలు దాహార్తితో అల్లాడిపోతున్నాయి.

పట్టించుకోని అధికారులు



మాచాపూర్‌లో పిచ్చి మొక్కలు, చెత్తతో నిండిన నీటి తొట్లు

గతంలో గ్రామాల శివారు ప్రాంతాల్లో, నీటి వసతి ఉన్న చోట నీటి తొట్లను నిర్మించారు. కొద్ది రోజుల పాటు వాటిని వినియోగించిన ఆ తర్వాత, వాటి నిర్వహణను ఏళ్ల తరబడి పట్టించుకోక పోవడంతో గ్రామాల్లో నిర్మించిన నీటి తొట్లు నిరుపయోగంగా మారాయి. కొన్ని గ్రామాల్లో నీటి తొట్లు బీటలు వారగా, మరి కొన్ని గ్రామాల్లో తొట్ల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి, చెత్తా చెదారంతో నిండిపోయాయి. వేసవిలో నీటి వసతిని కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నట్లు పశువుల పెంపకందారులు, రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆయా గ్రామాల్లో నిర్మించిన నీటి తొట్లను శుభ్రం చేసి వినియోగంలోకి తీసుకురావాలని పశువుల పెంపకం దారులు, రైతులు కోరుతున్నారు.

శివనామ స్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

మహాశివరాత్రిని పురస్కరించుకుని శుక్రవారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులుతీరారు. అధికారులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పండితులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పార్వతి పరమేశ్వరుల కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.

కొండపాక, మార్చి 8: మండలంలోని మర్పడగ విజయదుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రాన్ని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి సందర్శించి పూజలు చేశారు. వీరికి క్షేత్ర నిర్వాహకులు హరినాథశర్మ సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, రాజిరెడ్డి, సురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు. కొండపాక రుద్రేశ్వరాలయంలో ట్రస్టు ప్రతినిధి వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, ట్రస్ట్ ప్రతినిధి రేనికింది బాలయ్య, మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. కొండపాక ఆనంద నిలయంలోని అష్టాదశ పీఠ సహిత ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. మర్పడగ విజయదుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో రాంపూర్ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి పూజలు చేశారు. అష్టాదశ శక్తి పీఠ సహిత ఉమా రామలింగేశ్వర స్వామి కి సిద్దిపేటకు చెందిన గట్టు అమర్ నాథ్ పద్మావతి దంపతులు వెండి ఆభరణాలను సమర్పించారు.

● **చేర్యాల:** మహాశివరాత్రి వేడుకలను చేర్యాల మండల ప్రజలు అత్యంత భక్తిప్రపత్తులతో ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలలోని శైవక్షేత్రాలను సందర్శించి శివుడికి అభిషేకం చేశారు. ఉపవాసాలతో జాగరణ చేశారు. లింగోద్భవ సమయంలో అభిషేకం చేశారు. చేర్యాల మునిసిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి స్థానిక శివాలయంలో, చిన్నిమల్లన్న దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మల్లన్న ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి ప్రత్యేకపూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చేర్యాల, మద్దూరు, ధూళిమిట్ట, కొమురవెల్లితో పాటు పొరుగుమండలాలకు చెందిన ప్రజలు ఇంటిల్లిపాది మూట, ముల్లెతో కొమురవెల్లికి పయానమయ్యారు. ఒక్కపొద్దులతో మల్లన్న సన్నిధికి చేరుకుని జాగరణ చేసేందుకు భారీగా తరలివెళ్లనుండటంతో జనగామ ఆర్టీసీ డిపో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. శుక్రవారం నుంచి శనివారం సాయంత్రం వరకు 30 ఆర్టీసీ బస్సులు నిరంతర రాకపోకలు సాగిస్తాయని అధికారులు తెలిపారు.

● **మద్దూరు:** మద్దూరు మండలంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకల్ని మండల ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పలు గ్రామాల్లో భక్తులు ఆలయాలకు వెళ్లి అభిషేకాలు నిర్వహించారు. మద్దూరులో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని అర్చకులు పానుగంటి తిరుపతయ్య వైదిక నిర్వాహణలో ఘనంగా నిర్వహించారు.



కొమురవెల్లి మల్లన్న ఆలయ ముఖమండపంలో మాజీ ఎమ్మెల్యే, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

● **జగదేవ్‌పూర్:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తిగుల్ గ్రామంలో పార్వతీ పరమేశ్వర ఆలయంలో గ్రామానికి చెందిన దాత స్వర్గం వెంకటేష్ తన సొంత ఖర్చుతో ఏర్పాట్లు చేసిన భారీ పరమ శివుడి విగ్రహాన్ని తిగుల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాశ్‌రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు మనోజ్, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, బబ్లూ, వెంకటేశ్, అంజిరెడ్డి, భాను, స్వామి, నరసింహరెడ్డి, దుర్గప్రసాద్ పాల్గొన్నారు.

● **రాయపోల్:** రాయపోల్ మండలంలోని రాయపోల్, అనాజీపూర్ తదితర గ్రామాల్లో రాత్రి శివ పార్వతుల కల్యాణం నిర్వహించారు.

● **బెజ్జంకి:** మండలంలోని లక్ష్మీపూర్, గుండారం, కల్లేపల్లి, తోటపల్లి, గాగిల్లాపూర్, వడ్లూరు, బేగంపేట, వీరాపూర్ గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు జాగారం చేసి దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో శివలింగానికి అర్చకులు పంచామృతాభిషేకాలతో, బిల్వపత్రాలతో పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

● **నారాయణరావుపేట/నంగునూరు:** నారాయణరావుపేట మండల కేంద్రంలోని మహిమాన్విత పుణ్యక్షేత్రం శ్రీ బుగ్గరాజేశ్వర స్వామి ఆలయం భక్తుల శివనామస్మరణతో మారుమోగింది. తెల్లవారుజాము నుంచి బుగ్గరాజేశ్వర స్వామిని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో బారులు తీరారు. భక్తులు ఆలయం ఆవరణలో దీపారాధన చేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు. ఉపవాస దీక్ష చేసే భక్తులకు అల్పాహారం అందజేశారు. నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో శివాలయాలు శివనామస్మరణంతో మార్మోగాయి. మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఖాత గ్రామంలోని మా దేవుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



తిగుల్ గ్రామంలో పార్వతీ పరమేశ్వర ఆలయంలో పరమేశ్వరుడి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

నర్మెట్ట, పాలమాకుల, అక్కెనపల్లి గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఆనవాయితి ప్రకారం మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామ ప్రజలు నర్మెట శివాలయంలో స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్నారు.

● **చిన్నకోడూరు:** చిన్నకోడూరు మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న శివాలయాలలో మహాశివరాత్రి వేడుకలను అంగరంగ వైభవంగా జరిగాయి. భక్తులు ఆయా గ్రామాల్లోని శివాలయాలలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శివరాత్రి సందర్భంగా ఆలయాల్లో గణపతి పూజ, హోమం, అభిషేకాలు, అర్చనలు, శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. శివనామస్మరణతో ఆలయాల పరిసరాలు మార్మోగాయి. పలు ఆలయాల వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

● **తొగుట:** మహాశివరాత్రిని సందర్భంగా తొగుట మండలంలోని ఎల్లారెడ్డిపేట, కాన్గల్, తొగుట, రాంపూర్ గ్రామాల్లోని శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. తొగుట రాంపూర్ కోటిలింగాల దేవాలయంలో రంగంపేట పీఠాధిపతి మాధావానంద సరస్వతి స్వామి పర్యవేక్షణలో భవాని చంద్రమౌళీశ్వర స్వామి కల్యాణాన్ని ఆలయ అర్చకులు ప్రసాద్ పురోహితులు కన్నుల పండుగగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి దంపతులు, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

● **ములుగు:** ములుగు మండలంలోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శివాలయాన్ని అలంకరించారు. ఉదయం నుంచి భక్తులు క్యూలైన్‌లో దర్శనం కోసం బారులు తీరారు.

● **వర్గల్:** వర్గల్ మండల కేంద్రంలోని శంభుగిరి కొండ గుహల్లో స్వయంభువుగా వెలసిన శంభులింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు జంగం వీరభద్రయ్య ఆధ్వర్యంలో ఉదయం స్వయంభు శంభులింగేశ్వరస్వామి వారికి విశేష పంచామృతాభిషేకాలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులు శంభులింగేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకాలు చేశారు. ఈ శంభులింగేశ్వర స్వామివారి దర్శనం కోసం భక్తులు ఆలయం వద్ద క్యూలైన్లలో బారులు తీరారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. వర్గల్ మండలం మైలారంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పార్వతీ పరమేశ్వర కల్యాణం వైభవంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ మంజుల కృష్ణ, నాయకులు కనకయ్యతో పాల్గొన్నారు.



నారాయణరావుపేట ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

● **దుబ్బాక/మిరుదొడ్డి/అక్బర్‌పేట-భూంపల్లి:** దుబ్బాక, మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల్లో మహాశివరాత్రిని పురస్కరించుకుని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. ఈసందర్భంగా దుబ్బాకలోని ఉమామహేశ్వరాలయం, నీలకంఠ, మార్కండేయ, కాశీవిశ్వనాథ, చెల్లాపూర్‌లోని సోమేశ్వరాలయాలను భక్తులు దర్శించుకున్నారు. అలాగే మిరుదొడ్డి మండలంలోని మోతె శ్రీరామలింగేశ్వరాలయం, అల్వాల్‌లోని శివాలయం, రామేశ్వరంపల్లి కూడవెల్లి రామలింగేశ్వరాలయం, చౌదర్‌పల్లిలోని దుబ్బరాజేశ్వరాలయాల్లో ప్రత్యేకపూజలను నిర్వహించారు. దీంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

● **గజ్వేల్:** గజ్వేల్ డివిజన్‌తో పాటు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. మహాశివరాత్రిని పురస్కరించుకుని వేకువజాము నుంచే శివాలయాలకు భక్తులు పోటెత్తారు. గజ్వేల్ పట్టణంలోని రామాలయం, అన్నపూర్ణ విశ్వేశ్వరాలయం, శ్రీస్వయంభూ పార్థివేశ్వరాలయంలో భక్తులు అభిషేకాలు నిర్వహించి పూలు, పత్రి, బిల్వం సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. పార్థివేశ్వరాలయంలో పార్వతి పరమేశ్వరుల కల్యాణాన్ని నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి గజ్వేల్ రామాలయంలో పూజలను నిర్వహించారు. ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళిలు ప్రజ్ఞాపూర్ శ్రీస్వయంభూ పార్థివేశ్వరాలయంలో అభిషేకాలు, పూజలను నిర్వహించారు.

● **కొమురవెల్లి:** పంటలు సమృద్ధిగా పండాలని శివుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆకాంక్షించారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామిని మహాశివరాత్రి సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామిని మాజీ ఎమ్మెల్యే, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి దర్శించుకున్నారు. సందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేకం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహదేవుని శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు ఉన్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామిని బిగ్‌బాస్ విన్నర్ పల్లవి ప్రశాంత్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు.

● **అక్కన్నపేట:** మండలంలోని మల్లంపల్లి, చౌటపల్లి, జనగామ, అక్కన్నపేట, అంతక్కపేట గ్రామాల్లోని శివాలయాల్లో మహాశివరాత్రిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో పూజారులు శివునికి అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



కొండపాక: మర్పడగలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న క్షేత్ర నిర్వాహకులు



ప్రజ్ఞాపూర్ పార్థివేశ్వరాలయంలో అభిషేకం నిర్వహిస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



కొమురవెల్లికి ట్రాక్టర్‌లో వెళ్తున్న భక్తులు



వర్గల్ స్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



చిన్నకోడూరు మండలం సలేంద్రి రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం



గుండారం శివాలయంలో పావనపట్టాన్ని అందజేస్తున్న భక్తులు

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● **డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

చేర్యాల/మద్దూరు మార్చి 8: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని జనగామ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఎస్‌డీఎఫ్ నిధులు రూ.5లక్షల వ్యయం చొప్పున చేర్యాల మండలం రాంపూర్, ఆకునూరు, కొత్త దొమ్మాట, కడవేరుగు గ్రామాలలో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీలేదన్నారు. మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామంలో జనగామ డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఎస్‌డీఎఫ్, ఈజీఎస్ నిధులు రూ. 10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు.



రాంపూర్ గ్రామంలో సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

గాయపడిన జర్నలిస్టుకు పరామర్శ

కొద్దిరోజులక్రితం రోడ్డుప్రమాదంలో గాయాలపాలైన చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన జర్నలిస్టు అనుముల నర్సిరెడ్డిని డీసీసీ జనగామ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాలలో మల్లన్న ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, నాయకులు కొమ్ము రవి, మంచాల చిరంజీవులు, ముస్త్యాల యాదగిరి, సనాది భాస్కర్, బనుక శిరాజ్‌యాదవ్, దాసరి శ్రీకాంత్, కాటం శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీ హయాంలో మహిళలకు రక్షణేది

● **ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాచారం శేఖర్**

గజ్వేల్, మార్చి 8: బీజేపీ హయంలో మహిళలకు రక్షణ కరువైందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాచారం శేఖర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లోని బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అమ్మాయిలకు రక్షణ లేకుండా పోయిందని, కేంద్రంలోని ప్రభుత్వం పదేళ్లుగా అధికారంలో ఉన్నా, అమ్మాయిలకు రక్షణ ఇవ్వడంలో విఫలమైందని ఆరోపించారు. అమ్మాయిలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని, ఈ సమాజంలోని అన్ని రంగాల్లో మహిళలు, అమ్మాయిలు ముందున్నా, వారికి ఎలాంటి మద్దతు లభించడంలేదన్నారు. స్వాతంత్ర్య వచ్చి 76ఏళ్లు అవుతున్నా మహిళలకు రక్షణ, సమానత్వం, విలువ లేదన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.



వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు

గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి

● **మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి**

గజ్వేల్, మార్చి 8: గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. గజ్వేల్ మండల పరిధిలోని దిలాల్‌పూర్ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గజ్వేల్ నియోజకవర్గంలోని గ్రామాలను అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మద్దూరి మల్లారెడ్డి, టీపీసీసీ నాయకులు సాజిద్‌బేగ్, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, వహీద్, సురేశ్ తదితరులున్నారు.

నిధులు మంజూరైనా పనుల్లో జాప్యం



నాణ్యతలేమి కారణంగా ట్యాంక్ నుంచి లీకవుతున్న నీళ్లు

మద్దూరు, మార్చి 8: ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల మరమ్మతులతో పాటు పునర్నిర్మాణానికి ఏడాది క్రితం ప్రభుత్వ నిధులు మంజూరైనా, సంబంధిత అధికారులు అలసత్వం కారణంగా గుత్తేదారు పనులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాడు. మద్దూరు మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి రూ. 25 లక్షలు, లద్నూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి రూ.23 లక్షలు మంజూరయ్యాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు గుత్తేదారు సకాలంలో పనులు పూర్తి చేయించడంలో విఫలమయ్యాడు. దీంతో తమకు ఇబ్బందులు తప్పడం లేదంటూ పీహెచ్‌సీ సిబ్బంది వాపోతున్నారు. సంబంధిత శాఖ ఏఈ ఏనాడూ పీహెచ్‌సీలలో గుత్తేదారు నిర్వహించే పనులపై పర్యవేక్షించింది లేదని, పలుమార్లు ఫోన్ చేసినా స్పందించడంలేదంటూ మండిపడుతున్నారు.

ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శలు

సిద్దిపేట క్రైం, మార్చి 8: సిద్దిపేట పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు శ్రీనివాస్‌కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. ఆయన నివాసంలో హరీశ్‌రావు ఆయన్ని పరామర్శించారు. అనంతరం సిద్దిపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పార్టీ యువజన విభాగం నాయకుడు, జర్నలిస్ట్ రంగధాంపల్లి శ్రీనివాస్‌గౌడ్‌ను పరామర్శించారు. 13వ వార్డు కౌన్సిలర్, పార్టీ సీనియర్ నాయకుడు విఠోబ ఇటీవల అనారోగ్యంతో చికిత్స జరగగా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ములుగు, మార్చి 8: నేడు ములుగు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని సంబంధిత విద్యుత్ అధికారులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ములుగు సబ్‌స్టేషన్ పరిధిలో ఉనన గ్రామాలన్నింటికీ ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. సబ్‌స్టేషన్‌లో కొన్ని పనుల కారణంగా విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందన్నారు. పనులు పూర్తయిన తర్వాత యథావిధిగా విద్యుత్ సరఫరా ఉంటుందని తెలిపారు.

క్రీడలతో శారీరక దృఢత్వం

సిద్దిపేట అర్బన్, మార్చి 8 : క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆనందం కూడా కలుగుతుందని పీఏసీఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్, సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి ఉపసర్పంచ్ సంతోష్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో చింతల ఐలయ్య యాదవ్ రిటైర్ట్ టీచర్ స్మారక క్రికెట్ పోటీలను ప్రారంభించారు. క్రీడా పోటీలు మూడు రోజులపాటు కొనసాగుతాయని, గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందజేస్తామని ఆయన తెలిపారు.

మహిళలపై వివక్షను రూపుమాపాలి

● **డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

గజ్వేల్, మార్చి 8: మహిళల పట్ల ఉన్న వివక్షతను రూపుమాపడమే మహిళా దినోత్సవం ఉద్దేశ్యమని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. గజ్వేల్ మండల పరిధిలోని ప్రజ్ఞాపూర్, కొడకండ్ల, దాచారం గ్రామాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ.. మగవారికి ఎక్కువ జీతం, ఎక్కువ విలువ ఎలా ఇస్తున్నారో.. మహిళలకు పక్షపాతం లేకుండా వారితో సమానంగా జీతాన్ని, విలువను, గుర్తింపును ఇవ్వాలన్నారు.

● **గజ్వేల్‌టౌన్:** డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం గజ్వేల్ మండలంలోని కొడకండ్ల, ప్రజ్ఞాపూర్‌లలో మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

● **కొండపాక:** మండలంలోని మర్పడగ గ్రామపంచాయతీలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయిలో పనిచేస్తున్న సిబ్బందిని ఎంపీటీసీ ఆంజనేయులు సత్కరించారు. గ్రామపంచాయతీ సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ, వైద్య సిబ్బందిని శాలువ కప్పి సత్కరించారు.

● **దుబ్బాక,రూరల్:** దుబ్బాక మండలంలోని రామక్కపేట సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వేరోస్ రాష్ట్ర నాయకులు జనార్దన్, జిల్లా అధ్యక్షుడు బాబుల ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులను శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు శంకర్, మహంకాళీ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

● **బెజ్జంకి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం స్వేరోస్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వేరోస్ నెట్వర్క్ సభ్యులు ప్రభుత్వ ఆస్పత్రి, పోలీస్‌స్టేషన్‌లో మహిళా ఉద్యోగులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో స్వేరోస్ నెట్వర్క్ జిల్లా అధ్యక్షుడు ఉప్పులేటి బాబు,రమేష్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

● **చేర్యాల:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం చేర్యాల మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఎంపీటీసీ తోళ్ల బాలరాజు గ్రామపంచాయతీ కార్యాలయ మహిళా సిబ్బందిని సన్మానించారు. అలాగే చేర్యాల పట్టణంలో ఐద్వా కార్యదర్శి ఇప్పకాయల శోభ ఆధ్వర్యంలో మహిళలను సత్కరించారు. మహిళా హక్కుల సాధనకు పాటుపడాలని సూచించారు. మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయయన్నారు.



రామక్కపేటలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న స్వేరోస్ నాయకులు



మర్పడగ గ్రామపంచాయతీలో సిబ్బందిని సత్కరిస్తున్న ఎంపీటీసీ



గజ్వేల్ మండలం దాచారంలో మహిళా దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న డీబీఎఫ్ నాయకులు

బీవీఆర్‌ఐటీలో విద్యుత్ వాహనాల పోటీలు



పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్న విద్యార్థినులు

నర్సాపూర్, మార్చి 8: నర్సాపూర్ సమీపంలోని బీవీఆర్ ఐటీ కాలేజీలో నిర్వహిస్తున్న బాజా సైండియా-24 పోటీలో భాగంగా శుక్రవారం విద్యుత్ వాహనాల పోటీలు నిర్వహించారు. విష్ణు మోటార్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. మహిళ దినోత్సవం సందర్భంగా ఈ బాజా పోటీలు మూడవ రోజు శుక్రవారం కేవలం విద్యార్థినులు తయారు చేసిన వాహనాలను ప్రదర్శించి, పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె.వి.విష్ణు రాజు మాట్లాడుతూ.. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించి వారికి అవకాశాలు కల్పించినప్పుడే మహిళా దినోత్సవానికి సార్థకత అని పేర్కొన్నారు. మహిళలను కఠినమైన రంగంలో కూడా ప్రోత్సహించి వారి ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడుతాయన్నారు. విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకంగా మహిళల కోసమే ఇంజనీరింగ్ కాలేజీలు నిర్వహిస్తుందన్నారు.